# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | ఆదివారం-30- నవంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 183 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in





## నగర కార్మికులకు ఊరటగా ఇందిరమ్మ క్యాంటీన్లు



- కార్మికుల కోసం కీలకంగా మారిన ఇందిరమ్మ క్యాంటీన్లు
- నగరంలో క్యాంటీన్ల విస్తరణకు మంత్రి ఆదేశాలు
- పొదుపు మహిళా గ్రూపులకు రుణాలు, ఉద్యోగావకాశాల హామీ
- ఇదిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ మహిళలకు అప్పగించనున్న ప్రభుత్వం
- పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేస్తున్న మున్సిపల్ అధికారులు

2లో

## దీక్షా దివాస్ డ్రామాలు

### సీతక్క ఆగ్రహం




- దీక్షా దివాస్ వెనుక కుట్రలున్నాయని మంత్రి ఆరోపణ
- రెండేళ్లలోనే సంక్షేమ పథకాల విస్తరణను సీతక్క ప్రస్తావన
- బీఆర్ఎస్ దశాబ్ద పాలనపై ప్రశ్నల వర్షం
- సోషల్ మీడియాను తప్పుడు ప్రచారానికి వాడుతున్నారని విమర్శ

2లో

### భవిష్యత్ విద్యుత్ లక్ష్యాలకు

# తెలంగాణ దూసుకెళ్తోంది



### అవసరాల దృష్ట్యా కొత్త విద్యుత్ ప్లాంట్లకు కేబినెట్ ఆమోదం

- బీఆర్ఎస్ ఆరోపణలు నిజం కావు – భట్టి స్పష్టం
- 2047కు మూడు ట్రిలియన్ జీడీపీ లక్ష్యంతో విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్న అంచనా
- 2034 నాటికి 44వేల మెగావాట్లు అవసరం – పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- సౌర–పవన విద్యుత్‌లో రాష్ట్రం వెనుకబడి ఉందని మంత్రి విమర్శ
- గ్రిడ్ స్థిరత్వానికి థర్మల్ విద్యుత్ కీలకం
- థర్మల్ ప్రాజెక్టులకు గ్లోబల్ టెండర్లే – అవినీతి ఆరోపణలు అబద్ధం
- రామగుండం, మక్తల్‌లో కొత్త ప్రాజెక్టుల పరిశీలన
- విద్యుత్ లోటు 2034 నాటికి భారీగా పెరిగే అవకాశం



**హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):**
రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకునే కొత్త విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రూ.వేల కోట్ల అవినీతి కోసమే వీటిని చేపట్టారన్న విపక్ష బీఆర్ఎస్ ఆరోపణలు సత్యదూరమన్నారు. రాజకీయ దుగ్ధతోనే తప్పుడు ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యం వైపు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందుకు ప్రధాన శక్తి విద్యుత్ రంగమేనని, అందుకే దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ప్రజాభవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో భవిష్యత్ విద్యుత్ డిమాండ్‌ను భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 'తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్తే వెన్నెముక. తయారీ, సర్వీస్, అగ్రికల్చర్ రంగాలకు విద్యుత్ ప్రాణాధారం.

మిగతా 2లో

## చివరి రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు భారీ స్పందన

- టోకెన్లతో రాత్రివరకు కొనసాగిన నామినేషన్ల దాఖలు
- మొత్తం సంఖ్యపై స్పష్టత ఆదివారం వెలువరించనున్న అధికారులు
- మొదటి దశలో 4,236 పంచాయతీలు, 37,440 వార్డు స్థానాలకు ఎన్నికలు
- రెండో విడత నామినేషన్లు నేటి నుంచి ప్రారంభం



**హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):**
గ్రామ పంచాయతీ తొలివిడత ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు చివరిరోజైన శనివారం భారీ స్పందన కనపడింది. గురు, శుక్రవారాల్లో అంతంత మాత్రంగానే నామినేషన్లు దాఖలు కాగా, చివరిరోజు పోటాపోటీగా నామినేషన్లు వేశారు. ఆఖరు రోజు సమర్పించిన నామినేషన్లకు సంబంధించి అన్ని జిల్లాల నుంచి శనివారం అర్ధరాత్రి వరకు కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కి పూర్తిస్థాయి సమాచారం చేరలేదు. సర్పంచ్, వార్డు సభ్యస్థానాలకు రాత్రి 8, 9 గంటల దాకా కూడా అభ్యర్థుల నామినేషన్ల దాఖలు సాగింది.

మిగతా 2లో

## కేసీఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

- దీక్షా దివస్ సభలో ప్రతిపక్షాలపై కేటీఆర్ ధ్వజమెత్తు
- 'కేసీఆర్‌ను విమర్శించేవారే ఉద్యమంలో లేని వారు' – కేటీఆర్
- తెలంగాణ కథలో హీరో–విలన్ పోలికలతో కేటీఆర్ వ్యాఖ్యలు
- మేడిగడ్డపై కుట్ర ఆరోపణలు; కాంగ్రెస్‌నే విలన్‌గా పేర్కొన్న కేటీఆర్
- సీఎం రేవంత్‌కు బైఎలక్షన్ సవాల్ విసిరిన మాజీ మంత్రి



**హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):**
కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా

మిగతా 2లో

## కాంగ్రెస్–బీఆర్ఎస్‌లపై ఘాటు వ్యాఖ్యలు

- కాంగ్రెస్–బీఆర్ఎస్ పై కిషన్‌రెడ్డి విమర్శలు
- పార్టీ ఫిరాయింపులపై ద్వంద్వ వైఖరి ఆరోపణ
- బీసీ రిజర్వేషన్లలో రెండు పార్టీల అన్యాయం
- పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు
- టెక్స్టైల్ పార్క్, ఆర్ఎంయూ పనులపై సమీక్ష
- పత్తి, ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం సహాయం



**హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):**
పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రజాతీర్పును కాలరాయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఖరి ఒక్కటేనని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోగా, అలా వచ్చిన కొందరు సిగ్గులేకుండా మంత్రి పదవుల్లో కొనసాగారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కూడా అదే పని చేస్తోందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుందని విమర్శించారు. తమ పార్టీలో చేరే వారిని రాజీనామా చేసి వస్తేనే తీసుకున్నామని చెప్పారు.
ఆ రెండు పార్టీల నిర్ణయాల వల్లే రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. కిషన్‌రెడ్డి శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రేటర్ వరంగల్‌లో పర్యటించారు. వందేభారత్ రైలులో సికింద్రాబాద్ నుంచి వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న ఆయన.. స్టేషన్‌లో పనులను పరిశీలించి, చాయ్ పే చర్చ నిర్వహించారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ)ను సందర్శించారు.

మిగతా 2లో

## భట్టి పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

- విద్యుత్ గణాంకాల్లో పీపిటీ–శ్వేతపత్రం భేదాలు
- థర్మల్ ప్లాంట్ల నిర్మాణంపై అవినీతి సూచనలు
- గ్రీన్ ఎనర్జీ–సోలార్ లక్ష్యాలకు అవగాహన తక్కువ
- మంత్రుల వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్న ఆవేదన
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ లో అవాస్తవ లెక్కలు



**హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):**
విద్యుత్ శాఖ మంత్రిగా రెండేళ్లుగా పనిచేస్తున్నా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన శాఖ లోని అంశాలపై అవగాహన లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తాను నిర్వహిస్తున్న శాఖలోని అంశాలపై ఒక్కోసారి ఒక్కో లెక్కను చెప్తున్న భట్టి.. 'ఇతరులు రాజకీయాలకు పనికి రారు'అన్నట్టుగా వ్యాఖ్యలు చేస్తున్నాడని విమర్శించారు.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# నగర కార్మికులకు ఊరటగా ఇందిరమ్మ క్యాంటీన్లు

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

నగరానికి ఉపాధికోసం వచ్చే కార్మికులకు ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో దోహదపడ్డాయని, ఈ క్యాంటీన్లను నిరుపేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కోరారు. కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు.

అలాగే పొదుపు మహిళా సభ్యులు మరిన్ని గ్రూపులు పెంచాలని, త్వరలో వడ్డీలేని బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా పొదుపు గ్రూపు సభ్యులకు అప్పగించి, వారి ఆర్థిక స్వావలంభనకు తోడ్పాడుటును అందిస్తామని తెలిపారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అవసరమైన చోట ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## భవిష్యత్ విద్యుత్ లక్ష్యాలకు

# తెలంగాణ దూసుకెళ్తోంది



(మొదటి పేజీ తరువాయి)

అలాంటి విద్యుత్ తలసరి వినియోగం దేశంలో 1,182 యూ నిట్లు ఉంటే, తెలంగాణలో 2,349 యూనిట్లుగా ఉంది. అయితే అత్యంత ఎక్కువ తలసరి వినియో గం ఉండే అమెరికా (12,551), జపాన్ (7,655), చైనా (6,524), జర్మనీ (5,904)లతో పోటీ పడే స్థాయికి తెలంగాణను తీసుకెళ్లాలన్నదే లక్ష్యం.

2025-26లోనే 7,163 మెగావాట్ల లోటు

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతోంది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (సీఈఏ) అంచనా ప్రకారం.. ప్రస్తుతం (2026-27) ఉన్న విద్యుత్ డిమాండ్ 19,529 మెగావాట్లు అయితే, 2033-34కు ఇది 30,139 మెగావాట్లకు చేరుతుంది. రాష్ట్ర లెక్కల ప్రకారం 2034-35 నాటికి 39,229 మెగావాట్ల డిమాండ్ ఉంటుంది. అదే 3 ట్రిలియన్ డాలర్ల అభివృద్ధికి చేరాలంటే 2034-35కు 44,388 మెగావాట్ల డిమాండ్ ఉంటుంది. ఈ క్రమంలో 2045-46 నాటికి 1,26,645 మెగావాట్లకు డిమాండ్ చేరుతుంది. 2025-26లో 7,163 మెగావాట్ల విద్యుత్ లోటు ఉంటే, ఇది 2034-35 నాటికి 62,656 మెగావాట్లకు చేరుతుంది. 3 ట్రిలియన్ జీడీపీ వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుని చూస్తే 2034-35 నాటికే 86,990 మెగావాట్ల విద్యుత్ లోటు ఉంటుంది. బిగ్ డేటా సెంటర్లు, ఎలక్ట్రికల్ వాహనాలు, సాగునీటి అవసరాల నేపథ్యంలో భారీ విద్యుత్ డిమాండ్ ఉంటుంది..'అని డిప్యూటీ సీఎం చెప్పారు.



'సంప్రదాయేతర ఇంధన వనరుల పెంపులోనూ మా ప్రభుత్వం వచ్చేదాకా సరైన ప్రణాళికలు లేవు. అందుకే సౌర, పవన విద్యుత్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీలో పూర్తిగా వెనుకబడి ఉన్నాం. సంప్రదాయేతర ఇంధన విద్యుత్‌లో ప్రస్తుతం 12,831 మెగావాట్ల లోటు ఉంటే, 2034-35 నాటికి ఇది 54,675 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంది. సోలార్ విద్యుత్ మార్కెట్లో అతి తక్కువకే లభిస్తోంది. ఈ నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీ పెంచడం కోసం కృషి జరుగుతోంది. అయితే దీన్నే నమ్ముకుని ముందుకు వెళ్ళలేం. సమతూకం చేసే క్రమంలో థర్మల్ విద్యుత్ అవసరమూ భారీగా ఉంది. దీన్ని అభివృద్ధి చేయకపోతే గ్రిడ్ కుప్పకూలే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే రోజుకు రూ.1,500 కోట్ల నుంచి రూ.2 వేల కోట్ల నష్టం జరుగుతుంది. గ్రిడ్ సామర్థ్యం స్థిరంగా ఉండాలంటే రాష్ట్రంలో మరో 6 వేల మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణం అవసరమని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టింది.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకునే కొత్త విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం విపక్షంలో ఉన్నప్పుడూ కోరాం. మక్తల్‌లో థర్మల్ లేదా ఇతర ప్లాంట్లు ఏవి పెడితే బాగుంటుందో పరిశీలిస్తున్నాం..'అని భట్టి పేర్కొన్నారు.

'విపక్షాలు భారీ అవినీతి అని ప్రచారం చేస్తున్నాయి. ప్రాజెక్టులే మొదలవ్వకుండా రూ. కోట్ల కుంభకోణం ఎక్కడ్నుంచి వచ్చింది? థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి గ్లోబల్ టెండర్లు పిలుస్తాం. మార్కెట్ రేట్ల ప్రకారం తక్కువ ఉన్న వాటికే పనులు అప్పగిస్తాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుమతించని ఎన్‌టీపీసీ ప్రాజెక్టుల్లో 800 మెగావాట్లు తీసుకునేందుకు మా ప్రభుత్వం లేఖ రాసింది. వాళ్ళు చేసినట్టు మేము అవినీతి చేస్తామని భావించడం సరికాదు. యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని మేము విపక్షంలో ఉండగా వ్యతిరేకించలేదు. బొగ్గు లభ్యతకు దూరంగా పెట్టడాన్నే వ్యతిరేకించాం..'అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో ఎండీ ఎస్ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, సింగరేణి ఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివాస్ డ్రామాలు

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

బీఆర్‌ఎస్ నేతలపై మంత్రి సీతక్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీక్షా దివస్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏంటో దీక్షా దివస్‌లో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. శనివారం నాంపల్లి కోర్టు వద్ద మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అలాగే పలు ప్రాజెక్టులు, పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. వీటిని ప్రజలకు వివరించేందుకు 10 రోజుల పాటు తాము కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వాటిని అడ్డుకునేందుకే దీక్షా దివాస్ 10 రోజులు చేయాలని కుట్ర చేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు.

అబద్ధాల పునాదుల మీద, మా వ్యక్తిత్వాలను కించపరుస్తూ తప్పుడు పద్ధతులో రాజ్యమేలాలని చూస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో మీ తప్పుడు మార్ఫింగ్, తప్పుడు విధానాలను ప్రజలు తిప్పికొట్టారని తెలిపారు. సోషల్ మీడియా అంటే సోషల్ సర్వీస్‌కు ఉపయోగపడాలని అన్నారు. పని గట్టుకుని తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని, మీడియాను సొంత ప్రయోజనాలకు వినియోగంచుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవాల మీద నిలబడి పోరాటం చేయాన్నారు. గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతి పార్టీ పదేళ్లపాటు ఉందని ఇప్పుడు మేం కూడా పదేళ్ళ పాటు ఉంటామని తెలిపారు.

**నాంపల్లి కోర్టులో హాజరైన మంత్రి సీతక్క**

కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన దీక్షపై మంత్రి సీతక్కపై కేసు నమోదైంది. సీతక్కతో పాటు అప్పటి ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తదితరులపై కేసు నమోదు అయ్యాయి. విచారణలో భాగంగా శనివారం ఆమె నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు.

# చివరి రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు భారీ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మంచిరోజు కావడంతోపాటు మధ్యాహ్నం తర్వాత శుభముహూర్తం ఉండడంతో నామినేషన్ల సమర్పణకు పెద్దసంఖ్యలో అభ్యర్థులు పంచాయతీ కార్యాలయాలకు చేరుకున్నారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు వేసేందుకు క్యూలో ఉన్న వారికి టోకెన్లు ఇచ్చి కూర్చోబెట్టినట్టు అధికారవర్గాల సమాచారం. అర్ధరాత్రి వరకు కూడా మొత్తం ఎన్ని నామినేషన్లు పడ్డాయనే దానిపై స్పష్టమైన సంఖ్య తెలియరాలేదు.

చివరిరోజు సర్పంచ్ పదవికి 20వేలకు పైగా, వార్డు సభ్యుల పదవికి 50వేలకు పైగా నామినేషన్లు దాఖలైనట్లు అంచనా. దీనిపై ఆదివారం స్పష్టత వస్తుందని అధికారులు చెప్పారు. వచ్చేనెల 11న మొదటి దశలో 4,236 పంచాయతీల్లోని సర్పంచ్‌పదవులు, 37,440 వార్డు సభ్య స్థానాలకు గాను ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఆదివారం ఈ నామినేషన్ల పరిశీలనకు జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై సోమవారం అప్పీలు చేసుకునే వీలు కల్పించారు. డిసెంబర్3న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంది. నేటి నుంచి రెండో విడత నామినేషన్లు డిసెంబర్ 14న జరగనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికల కోసం ఆదివారం నుంచి మూడురోజుల పాటు నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ విడతలో 4,333 సర్పంచ్ పదవులకు, 38,350 వార్డుసభ్యస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.





# భట్టి పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ పాలసీలపై ఉండకపోవడం వల్లే అనేక పొరపాట్లు జరుగుతున్నాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని మానుకోవాలని, ప్రతిపక్ష నాయకులపై దురుసుగా మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలని హితవు పలికారు. విద్యుత్ శాఖపై శనివారం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా భట్టి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.


'అసెంబ్లీ సాక్షిగా విద్యుత్‌పై విడుదల చేసిన శ్వేతపత్రం, ఇటీవల విడుదల చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ గణాంకాలు పొంతన లేకుండా ఉన్నాయి. పీపీటీలో చెప్పిన గణాంకాలు తప్పుల తడకగా ఉన్నాయి. సోలార్ విద్యుత్ స్థాపిత సామర్థ్యం 2023లో 6,123 మెగావాట్లుగా శ్వేతపత్రంలో చెప్పి, పీపీటీలో మాత్రం 2025 నాటికి 5,415 మెగావాట్లుగా పేర్కొన్నారు. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఎక్కడైనా తగ్గుతుందా? శ్వేతపత్రం, పాలసీలోని గణాంకాలను పోల్చి చూసుకున్నారా లేదా? క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నం.8లో ప్రస్తుత కాంట్రాక్టెడ్ కెపాసిటీ 26,212 మెగావాట్లుగా చెప్పి, పేజీ నంబరు 10లో 2029-30 నాటికి 49,104 మెగావాట్లకు చేరుతుందని పేర్కొన్నారు. అంటే 2029-30 నాటికి 1,729 మెగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఇటీవలి కేబినెట్ నోట్ ప్రకారం 2,400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని తుంగలో తొక్కుతున్నారు..'అని హరీశ్ ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్‌బీఆర్‌ఎస్‌లపై ఘాటు వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

'బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోంది. బిహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని ప్రకటన చేసింది. చివరకు ఇప్పుడు 32 శాతం కూడా లేకుండా అన్యాయం చేసింది. బీసీలకు కేటాయించిన స్థానాల్లో ముస్లింలు పోటీ చేసే అవకాశం ఉంది. నిజమైన బీసీలకు రిజర్వేషన్లు దక్కడం లేదు. బీసీ జనాభాను తగ్గించి చూపి అన్యాయం చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్లపై ఒక్కమాట కూడా మాట్లాడే హక్కులేదు. కాంగ్రెస్ పార్టీయే మాకు ప్రధాన శత్రువు. ఆ పార్టీ ప్రభుత్వ అవినీతిపై పోరాటాలు చేస్తాం. హిల్ట్ పి వెనుక ఉన్న కుంభకోణంపై కూడా పోరాటాలు చేస్తాం. 22 పరిశ్రమలకు చెందిన భూములను అన్యాక్రాంతం చేయాలని చూడటం దారుణం. గ్రేటర్ వరంగల్‌ను వరంగల్, హనుమకొండ జిల్లాలుగా విభజించి, 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేసి పారిశ్రామిక వాడలను తరలించాలని ప్రభుత్వం చూడటంపై బీజేపీ పోరాటం చేస్తుంది..'అని కిషన్‌రెడ్డి తెలిపారు.

'దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోంది. 40 రైల్వేస్టేషన్ల పునరుద్ధరణకు రూ.కోట్లు వెచ్చించాం.



పీఎం మిత్రకింద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఇప్పటికే 3 కంపెనీలు అగ్రిమెంట్ చేసుకుని ముందుకెళ్తున్నాయి. కాజీపేట ఆర్‌ఎంయూ వచ్చే ఏడాదిలో పూర్తయ్యేలా పనులు వేగవంతం చేశాం. మామునూరు ఎయిర్‌పోర్టుకు భూసేకరణ తది దశకు చేరుతోంది. మామునూరు ఎయిర్‌పోర్టు, మెగా టెక్స్‌టైల్ పార్కులలో భూమిపూజ చేసేందుకు త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీని వరంగల్‌కు తీసుకు వస్తాం..'అని కేంద్రమంత్రి చెప్పారు.

'మోదీ ప్రధాని అయ్యాక రూ.60 వేల కోట్ల ఎంఎస్‌పీ చెల్లించి పత్తి కొనుగోళ్లు చేశాం. తెలంగాణలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు గతేడాది 110 ఉంటే ఈసారి 123కు పెంచాం. దేశవ్యాప్తంగా చూస్తే ఇప్పటివరకు తెలంగాణ నుంచే అత్యధికంగా పత్తి కొనుగోళ్లు జరిగాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు కేంద్రమే మద్దతు ధర ఇస్తోంది..'అని కిషన్‌రెడ్డి తెలిపారు. పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు.

కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు



ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు.

ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్‌స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సమాచారశాఖ మంత్రికి టీడబ్ల్యుజెఎఫ్ వినతి పత్రం అందజేత**

**హైదరాబాద్, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాల్సిందిగా సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ టీడబ్ల్యుజెఎఫ్, హెచ్ యు జె ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. అక్రిడిటేషన్ కార్డులు, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ, ఇళ్ల స్థలాల మంజూరు వంటి కీలక అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా టీడబ్ల్యుజెఎఫ్ ప్రతినిధుల బృందం ఐ అండ్ పిఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, జాయింట్ డైరెక్టర్ జగన్‌లను కూడా కలిసి వినతులు సమర్పించింది.ఇప్పటికే ఇటీవల రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు ఇదే అంశాలపై వినతి పత్రాలు అందజేసినట్టు నాయకులు తెలిపారు. ఈ క్రమంలో నగరంలోని ఐ అండ్ పిఆర్ అధికారులకు కూడా విజ్ఞప్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, రాజశేఖర్, హాష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకే రైల్వే పరిశ్రమ తల మానికం

- త్వరలో ప్రారంభం
- స్థానికులకు ఉద్యోగాల కోసం కృషి చేస్తా
- బొగ్గు, గనుల శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**కాజీపేట నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని అయోధ్య పురం గ్రామంలో నిర్మాణం చేస్తున్న రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయు) తెలంగాణ రాష్ట్రానికే తలమానికమని బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ అయోధ్య పురం లో నిర్మిస్తున్న ఆర్ఎంయు ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ కుమార్ శ్రీ వాత్సవతో కలిసి శనివారం సందర్శించారు. యూనిట్ లో జరుగుతున్న పనులను ప్రతి షెడ్డులో తిరుగుతూ క్షుణంగాపరిశీలించారు. సంబంధిత అధికారుల ను నుంచి పలు అంశాల పట్ల ఆరా తీశారు. అనంతరం ఆర్ఎంయు షెడ్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మౌలిక సదుపాయాల ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ పరిశ్రమ నిలుస్తుంద అన్నారు. తెలంగాణ లోని కాజీపేటలో "రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 8, 2023న శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రధాన రైలు మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ దేశ ఆర్థిక వృద్ధికి చక్రాలు ఇస్తుందని గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని, తద్వారా పురోగతిని ఉద్దేశ్యంతో సరిపోల్చడానికి మొత్తం లక్ష్యాన్ని నెరవేరుస్తుందని తెలిపారు. ఈ ప్రాంతం యొక్క సామాజిక ఆర్థిక అభివృద్ధిని సులభతరం చేయడా నికి, ప్రజల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని కాజీపేటలో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నడిబొడ్డున ఉన్న ఒక కేంద్ర స్థానంలో నుంచి రైలు రవాణా కనెక్టివిటీ, దేశంలోని అన్ని దిశలకు ప్రాప్యతతో ప్రాజెక్ట్ రాబోతోందని తద్వారా ఆర్డర్‌లను సమర్థవంతంగా డెలివరీ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. రూ. 521.36 కోట్ల మంజూరు చేసిన ఖర్చుతో టర్న్‌కీ ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ కి అప్పగించబడం జరిగిందన్నారు. కాజీపేటలోని రైలు తయారీ యూనిట్‌లో సౌకర్యవంతమైన తయారీ సౌకర్యంగా మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన 160.04 ఎకరాల భూమిలో ఈ ప్రాజెక్టును నిర్మించడం జరిగిందని తెలిపారు. టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్ మొదలైనవి, ఇవి 60,933 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడ్డాయన్నారు. యూనిట్లో అడ్మిన్ బ్లాక్, విశ్రాంతి గృహం, క్యాంటీన్, భద్రత. టాయిలెట్ బ్లాక్‌లు, బౌండరీ వాల్, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్, క్యాంటీన్ నిర్మిస్తున్నామని చెప్పారు. గ్రీన్ ఇనిషియేటివ్‌ల వైపు, 1 ఎం డబ్ల్యూ పి షెడ్ రూఫ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు, సహజ పగటి లైటింగ్, సహజ వెంటిలేషన్, ఎల్ఈడి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, వర్షపు నీటి సేకరణ జరుగుతాయన్నారు. ప్రస్తుతం యూనిట్లో 75% పనులు పూర్తయ్యాయన్నారు. వచ్చే సంవత్సరం యూనిట్ ప్రారంభ మవుతుందని, ప్రారంభంలోనే, 16 కార్ల 200 మెమో రేక్‌లను తయారుచేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తయారు చేస్తున్న రోలింగ్ స్టాక్ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిని పెంచుతుంది. దేశవ్యాప్తంగా కీలక మైన, అవసరమైన బల్క్ వస్తువులను రవాణా చేయడం ద్వారా ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతంలో కొత్త పారిశ్రామిక పర్యా వరణ వ్యవస్థకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. సరఫరా కోసం అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఊతం ఇస్తుంది. ఈ ప్రాంతం లో సామాజిక ఆర్థిక అభివృద్ధిని గణనీయం గా పెంచుతుంది, వాణిజ్య వ్యాపార వృద్ధికి వీలు కలుగుతుందన్నారు. ఆర్ఎంయు యూనిట్లో స్థానికులకు భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బి జై కుమార్ రత్ సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ డాక్టర్ ఆర్ గోపాల కృష్ణన్ ఆర్ వి ఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి వి సాయి ప్రసాద్ దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎం శ్రీధర్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, అరూరి రమేష్ లతోపాటు రైల్వే అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. భూ నిర్వాసితులతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం భూమిని ఇచ్చిన భూ నిర్వాసితులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిశారు కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు కొంతమంది భూ నిర్వాసితులకు పరిహారం రాలేదని ఈ విషయాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి దృష్టికి తీసుకు రాగా పరిహారాన్ని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు భువనిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలపై రైల్వే అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం బ్యూరో, నవంబర్ -29, తెలంగాణ ముచ్చట్లు ;** ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళితుల భూమి కబ్జా అన్యాయం

**అధికారులకు నోటీసులు పంపనున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**కూకట్‌పల్లి , నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడడమే కాకుండా, వారికి పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు.శని వారం ఆయన మూసాపేట్ దాయరగూడలోని సర్వే నెంబర్ 155లో దళితుల భూమి కబ్జా విషయం పై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బాధితులు తమ విన్నపాలు వివరించారు. కోర్టు కేసు నడుస్తుండగానే హైడ్రా అధికారులు దౌర్జన్యంగా స్థలాన్ని కబ్జా చేసి ఫెన్సింగ్ వేసిన విషయాన్ని చైర్మన్‌కు తెలియజేశారు.ఈ నేపథ్యంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, “50-60 ఏళ్లుగా దళితుల పూర్వీకులు ఉన్న భూమిపై కేసు పెండింగ్‌లో ఉండగా అధికారులే దౌర్జన్యంగా కబ్జా చేయడం అన్యాయం. దళితులకు అన్యాయం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించము” అని హెచ్చరించారు. హైడ్రా మరియు హెచ్ఎండిఏ అధికారులకు నోటీసులు జారీ చేస్తామని, అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఎలాంటి నోటీసులు, నష్టపరిహారం ఇవ్వకుండా భూముల ను కబ్జా చేసినందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. దళితులకు న్యాయం జరిగే వరకు పర్సనల్‌గా అండగా ఉంటామని, వారి భూమిని తిరిగి వారికి అందించే బాధ్యత కమిషన్ తీసుకుంటుందని చైర్మన్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో



మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు & సీట్ బెల్టుల వినియోగం.. డ్రైవర్లకు రక్షణ కవచాలు



ఎస్సై కవిత

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** హెల్మెట్లు & సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వెంసూర్ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు.

తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

# వెల్టూర్ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రమేష్ నామినేషన్



- బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వండి, గ్రామ అభివృద్ధికి పాటుపడతా
- బిజెపి సర్పంచ్ అభ్యర్థి చాకలి రమేష్

**పెద్దమందడి,నవంబర్29(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ సర్పంచ్ పదవికి బీజేపీ తరపున రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య, స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు.రమేష్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఉండాలని తెలిపారు. గ్రామస్తుల ప్రాథమిక సమస్యలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యా వనరులు వంటి అంశాల్లో బీజేపీ పార్టీతో కలిసి కృషి చేస్తే, గ్రామ అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా పనిచేస్తానని, ప్రజలు అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని, ప్రజల ఆశీస్సులతో గ్రామ సర్పంచిగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.బిజెపి అధిష్టానం సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. నామినేషన్ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్‌పై వేధింపులు.. ఇద్దరు యువకులు రిమాండ్

**సత్తుపల్లి టౌన్‌లో ఘటన**

**సత్తుపల్లి, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక పట్టణంలో మైనర్ బాలికను వెంటపడి వేధించిన ఇద్దరు యువకులపై సత్తుపల్లి పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. ఎస్సై ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం, స్థానికంగా నివసిస్తున్న బాలికను ప్రేమించమంటూ పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలా (షరీఫ్) అనే యువకులు పలుమార్లు వెంటపడి వేధించారు. అంతేకాకుండా బెదిరించి



దాడి చేసినట్లు బాలిక ఫిర్యాదులో పేర్కొంది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు సాగించి, శనివారం నిందితులిద్దరినీ అరెస్టు చేశారు. అనంతరం వారిని సత్తుపల్లి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధమైన పోలీసులు

## కల్లూరు డివిజన్‌లో రయట్ కంట్రోల్ డ్రిల్లులు

**సత్తుపల్లి, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు డివిజన్‌లో పోలీసులు అప్రమత్తమయ్యారు. అల్లర్ల నియంత్రణకు సంబంధించి శనివారం విస్తృతంగా రయట్ కంట్రోల్ డ్రిల్లులు నిర్వహించారు. ఏసిపి వసుంధర యాదవ్ సూచనల మేరకు డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. స్టేషన్ల వారీగా ఎస్‌హెచ్‌ఓలు సిబ్బందిని సమీకరించి ఏర్పాట్లు పూర్తి చేశారు. డ్రిల్లులో భాగంగా షీల్డ్ ఫార్మేషన్‌లు, అడ్వాన్స్-రిట్రీట్ కదలికలు, లాఠీ హ్యాండ్లింగ్, జనం నియంత్రణ చర్యలు వంటి అంశాలను అధికారులు అభ్యసించారు. ప్రజా శాంతిభద్రతల పరిరక్షణలో బలగాల సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వేగం పెంపుకు ఈ శిక్షణ దోహదం చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. డ్రిల్లులను ఏసిపి వసుంధర యాదవ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఎన్నికల డ్యూటీల్లో ఎలాంటి స్థితిగతులనైనా సమర్థంగా ఎదుర్కొనేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు.







# వేలేరు మండలంలోని క్లస్టర్లలో బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షణ

**వేలేరు, 29 నవంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** పంచాయితీ ఎన్నికల నామినేషన్లు నేటి (ఆదివారం) నుండి జరగనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ధర్మసాగర్ సిఐ శ్రీధర్, వేలేరు ఎస్సై సురేష్ సంయుక్తంగా మండల పరిధిలోని అన్ని క్లస్టర్లు, నామినేషన్ కేంద్రాలను పర్యటించారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛిత ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి వారు స్పష్టమైన సూచనలు అందించారు. గ్రామాలకు వచ్చే అభ్యర్థులు, కార్యకర్తలు నియమాలు, మార్గదర్శకాలు పాటించేవిధంగా అవగాహన కల్పించాల్సిందిగా అధికారులు సూచించారు. నామినేషన్లు ప్రశాంత వాతావరణంలో పూర్తి కావడానికి అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనంగా, క్లస్టర్ వారీగా సిబ్బంది విధులు, పహారా బృందాల కేటాయింపులు, రవాణా వసతులు, అత్యవసర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు.నామినేషన్ వేసే సందర్భంగా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.





# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయండి ఇన్చార్జీలకు కలెక్టర్ సూచనలు

**మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలో ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలతో అదనపు జిల్లా కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్.సుగుణబాయి, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ వెంకట్ రెడ్డి, ఏఓ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి ప్రస్తుత కొనుగోలు పరిస్థితులను అడిగి తెలుసుకుని, ట్యాబ్ ఎంట్రీలపై వివరాలు సమీక్షించారు. కొనుగోలు కేంద్ర ఇన్చార్జీలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు.ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యమవడం రైతుల చెల్లింపులపై ప్రభావం చూపుతోందని పేర్కొంటూ, ప్రతి ఎంట్రీను అదే రోజు పూర్తిచేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఏ కేంద్రంలోనైనా నిర్లక్ష్యం కనిపించినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే, రైతులకు చెల్లింపులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# గ్రామాభివృద్ధికి డబ్బుల రాజకీయాలు వద్దు.!

- సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకురాలు నాగమణి.
- అన్ని పార్టీల నేతలకు ఒకే సలహా.




**దమ్మపేట, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** దమ్మపేట మండలంలోని గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులకు ఒక ముఖ్యమైన సూచన చేస్తున్నట్టు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకురాలు గంగాధర నాగమణి తెలిపారు.

ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ, లేదా ఇతర పార్టీల నాయకులు అందరూ ఒక గ్రామ కమిటీగా కూర్చొని, ప్రజల ముందే చేయబోయే అభివృద్ధి పనులను స్పష్టంగా చెప్పాలని కోరారు.

డబ్బులు పంచడం, వస్తువులు పంచడం, అమాయక ఓటర్లకు ఆశలు చూపించడం వంటి పద్ధతులు గ్రామాలను వెనుకబెడతాయని ఆమె అన్నారు.

"ఎవ్వరి పార్టీ అయినా సరే--- డబ్బులు పంచి గెలవాలనే రాజకీయాలు ఆగాలి. అభివృద్ధి పనులతోనే ఓట్లను కోరండి. గ్రామం ముందుకు వెళ్లాలంటే ఇదే మార్గం" అని నాగమణి స్పష్టం చేశారు. పెద్దలు, ప్రజలు, ప్రతి పార్టీ శ్రేణులు ఈ సలహాను ఆలోచించి, స్వచ్ఛమైన ఎన్నికలకు సహకరించాలని ఆమె అభిలాష వ్యక్తం చేశారు.



# నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన జాలాది..

**ఖమ్మం బ్యూరో,నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన నుతి సత్యనారాయణ ను శనివారం వైరాలో ఆయన నివాసము నందు ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సీతారాములు, మిట్టపల్లి నాగి ,వీరంశెట్టి సీతారాములు, మరికంటి రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# వెల్టూర్ 9వ వార్డుకు స్వతంత్ర అభ్యర్థిగా బండి అనిత నామినేషన్

**పెద్దమందడి,నవంబర్29(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ పంచాయతీ 9వ వార్డుకు స్వతంత్ర అభ్యర్థిగా బండి అనిత నామినేషన్ దాఖలు చేశారు. శనివారం ఉదయం ఆమె తన అనుచరులతో కలిసి రిటర్నింగ్ అధికారిని కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బండి అనిత మాట్లాడుతూ.. ప్రజల అభిమానం, ఆశీస్సులతో సేవ చేయాలనే సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిశానని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడమే తన ధ్యేయమని అన్నారు.నామినేషన్ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## హసన్ పర్తి ఎస్సై దేవేందర్

**హసన్ పర్తి, నవంబర్ 29 ( తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో ఇన్స్పెక్టర్ చేరాలు ఆదేశాల మేరకు ఎస్సై దేవేందర్ ఆయా గ్రామాల్లోని వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలతో శనివారం రోజున సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఓటు హక్కు అమూల్యమైనదని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంతటి వారైనా ఎన్నికల నియమాలని విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక






# పుష్పాభిషేకాన్ని విజయవంతం చేయండి

◆ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు:** డిసెంబర్ 6న ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పుష్పాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పుష్పాభిషేక కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పైన హెలికాప్టర్ ద్వారా నిర్వహించే పుష్పాభిషేకం కార్యక్రమానికి వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని అంబేద్కర్ ని వారి ఆలోచనలను గౌరవించే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోమ్మెర స్టాలిన్, బోరెల్లి సురేష్, అందే కృష్ణ, నక్క మహేష్, మాడుగుల శివ, సమ్మయ్య, భావాండ్లపల్లి నరేష్ పాల్గొన్నారు.

# మద్దిగట్ల గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

◆ మద్దిగట్ల స్వతంత్ర సర్పంచి అభ్యర్థి గడ్డమీది నాగరాజు



**పెద్దమందడి,నవంబర్29(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా గడ్డమీది నాగరాజు శనివారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సమర్పణకు ఆయనతో పాటు బంధువులు, అనుచరులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నామినేషన్ అనంతరం గడ్డమీది నాగరాజు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో ప్రాథమిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు విశ్వసించి అవకాశమిస్తే తమ ఆశలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ కష్టపడతానని ఆయన అన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధిస్తానని భీమా వ్యక్తం చేశారు.



# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & అర్డర్

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా&అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. కొణిజర్ల, తనికెళ్ళ, మంచుకొండ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.



# శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో ఘనంగా స్పోకెన్ ఇంగ్లీష్ డే....

ఆకట్టుకున్న విద్యార్థుల వివిధ రకాల స్పోకెన్ ఇంగ్లీష్ యాక్టివిటీలు..

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ విద్యాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్ డే ను ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్పోకెన్ ఇంగ్లీష్ అనేది విద్యార్థుల్లో ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించడానికి పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం అని విద్యార్థులందరూ ప్రతిరోజు ఇంగ్లీషులో మాట్లాడేలా ప్రత్యేకమైన బోధనలను అవలంబించాలని, ఇంగ్లీషు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఇంగ్లీష్ ఆక్టివిటీలు అయినా కథలు చెప్పడం, సంభాషణలు, ప్రసంగాలు, పద క్రీడలు వంటి కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఉన్న భయాన్ని తొలగించి ధైర్యంగా మాట్లాడేలా విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ప్రేరేపించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ ఉచ్చరణ, పదసంపద పెరగడానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.






# ఏపీ–తెలంగాణలో 2వ స్థానం సాధించిన పోలిస్ ఈవైఈ హాస్పిటల్స్

**హైదరాబాద్, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** ఆవోపా వారు అందించే వైశ్య రత్న అవార్డు గ్రహీత, ప్రపంచ వ్యాప్తంగా వేల మందికి ఉపాధి కల్పిస్తూ అనేక బిరుదులు, అవార్డులు అందుకున్న నందనంపాటి రామాంజనేయులు (రాము) ఆరోగ్య రంగంలో మరో మైలురాయిని చాటుకున్నారు. తొమ్మిదేళ్ల క్రితం హైదరాబాద్ ఈసీఐఎల్‌లో పోలిస్ ఈవైఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజాదరణ పొందిన రాము, ఈ కాలంలో నగరంలో మరికొన్ని మూడు పోలిస్ ఈవైఈ హాస్పిటల్స్‌ను స్థాపించి అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నారు.ఈ క్రమంలో పోలిస్ ఈవైఈ హాస్పిటల్స్ ఈ ఏడాది టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన నేషనల్ ర్యాంకింగ్స్‌లో విశేషమైన గుర్తింపు పొందాయి. భారతదేశం మొత్తం మీద ఈవైఈ హాస్పిటల్స్ కేటగిరీలో 4వ స్థానం, ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాలలో 2వ స్థానంను సాధించాయి. ఈ అవార్డులను శనివారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి ఎన్.వి. రమణ, తెలంగాణ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా రాము స్వీకరించారు.ఆ తరువాత రాము ఈసీఐఎల్ ప్రాంతంలోని పోలిస్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి అవార్డు సెలబ్రేషన్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ శివరామకృష్ణ, మాజీ కార్పొరేటర్ రామారావు, విజయేంద్ర రెడ్డి, మహేష్, భాస్కర్, మోహన్, సుబ్బారావు, నీరజ్, ఉమా, విజయలక్ష్మి, గుంటూరు ఉమా పలువురు అతిథులు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.






# దీక్ష దివస్ చారిత్రాత్మక ఘట్టం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కేసీఆర్ సంకల్ప బలం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి కార్పొరేటర్ బన్నాల

**మేడ్చల్ మల్కాజ్గిరి, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా గండి మైసమ్మలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ చేపట్టిన ఉద్యమం తెలంగాణ సాధనలో చారిత్రాత్మక ఘట్టం, గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు గుర్తు చేయడం దీక్షా దివస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు, కేసీఆర్ అన్న తెగువతో నాలుగు కోట్ల మంది ప్రజలను ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఏకభావంగా ముందుకు నడిపించారు, కుల మతాలను దాటించి ప్రజల్లో దీక్ష దివస్ ప్రాముఖ్యతను పెంచారని ఆయన కొనియాడారు.అనంతరం, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, కేసీఆర్ సంకల్ప బలానికి దీక్షా దివస్ సాక్ష్యం అని పేర్కొన్నారు.గాలి, నీరు, నేల ఉన్నంతకాలం తెలంగాణలో "కేసీఆర్" అనే మూడు అక్షరాలు పదిలంగా నిలుస్తాయని అన్నారు.ఈకార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జరిపోతుల ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజన్ శేఖర్ , రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయిజన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి కొత్త రామారావు, వివిధ డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యమ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు మొదలగు వారు పాల్గొన్నారు.



# టి రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై భద్రతా సమీక్ష

**నేరేడ్మెట్, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** మహేశ్వరం, మిర్ఖాన్‌పేట్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ భద్రతా ఏర్పాట్లపై రాచకొండ సిపి సుధీర్ బాబు, ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, ఎస్బీ డీసీపీ జి.నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ శివకుమార్, సిపిఆర్బీ ఏసీపీ రమేష్‌పాల్గొన్నారు.రాచకొండ సిపి ఆఫీసు నేరేడ్మెట్‌లో జరిగిన ఈ సమావేశంలో సమ్మిట్ సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు, భద్రతా చర్యలపై విపులంగా చర్చించారు. నిన్న నిర్వహణ కమిటీ సభ్యులు, పలు శాఖలతో చేసిన సమన్వయ సమావేశాన్ని అనుసరించి ఇది మరో కీలక సమీక్షగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో సీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మిట్‌కు విఐపీలు, విదేశీ ప్రతినిధులు హాజరవుతుండడంతో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, అక్టోపస్, గ్రేహౌండ్స్, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ విభాగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సిపి ఆదేశించారు.



# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులుకు సీపీ ఘనంగా సన్మానం

**రాచకొండ, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో సేవలందించిన ముగ్గురు పోలీసు అధికారులను సీపీ జి. సుధీర్ బాబు ఐపీఎస్ ఘనంగా సత్కరించారు. చైతన్యపురి ఎఎస్ఐ ఎస్. నిరంజన్, అంబర్‌పేట ఏఆర్ఎస్ఐ ఎన్.మన్మధ్ కుమార్, సీపీ ఆఫీస్ హెడ్ కానిస్టేబు ల్ ఎన్. ప్రసాద్‌రావులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీపీ సుధీర్ బాబు ఈ సందర్భంలో మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో నిండినది. ఒత్తిడి పరిస్థితుల మధ్య కూడా క్రమశిక్షణ తో, సమర్థవంతంగా సేవలందించినందుకు ఈ అధికారులు అభినందనీయులు" అన్నారు.అతను పదవీ విరమణ తర్వాత ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ప్రశాంతమైన విశ్రాంతి జీవితం గడపాలని సూచించారు. అలాగే, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు ఆలస్యమవకుండా అందేలా సంబంధిత విభాగాధికారు లను ఆదేశించారు.ఈకార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ శివకుమార్, సిఏఓ పుష్పరాజ్, ఏఏఓ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కోఆపరేటివ్ ఏఓ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కార్పొరేటర్ ఆమోదం

**నాచారం, నవంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** నాచారం ప్రాంతంలోని సీనియర్ సిటిజన్స్ వారి కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని దీర్ఘకాలంగా వస్తున్న విజ్ఞప్తి చివరకు పరిష్కారం దిశగా సాగింది. నాచారం వార్డ్ ఆఫీసు నుండి బాబా నగర్ వెళ్లే మార్గంలో, గతంలో ప్రభుత్వ మరుగుదొడ్ల కోసం నిర్మించి వదిలివేసిన పిల్లర్ల వద్ద భవనాన్ని పూర్తి చేయాలని సీనియర్ సిటిజెన్లు కోరడం జరిగింది.ఈ నిర్మాణం కోసం సుమారు 45 లక్షల రూపాయలు ఖర్చవుతాయని, ఈ మొత్తం కార్పొరేటర్‌కు ప్రత్యేకంగా కేటాయించిన కోటి రూపాయల నిధుల నుండి మంజూరు చేయాలని సీనియర్ సిటిజెన్లు కలిసి కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు.



సీనియర్ల అభ్యర్థనపై కార్పొరేటర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు లేఖను జారీ చేశారు. కోటి రూపాయల నిధులలో భాగంగా సీనియర్ సిటిజన్స్ భవనంతో పాటు, అంబేద్కర్ నగర్ యువజన సంఘం భవన నిర్మాణం, అలాగే భవాని నగర్ రోడ్ నం.5లో ఖాళీ స్థలంలో మహిళా భవన్ నిర్మాణం కోసం జోనల్ కమిషనర్‌కు కూడా లేఖ పంపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి. సాయిబాబా, జి. శ్రీశైలం, ఆర్. ఎల్లేష్, ఇ. యాదయ్య, వి. నాగేశ్వర్ రావు, వి. నాగరాజ్, జి. యాదగిరి, ఆర్. జగన్నాథం, జె. సుబ్బారావు, ఎల్. సుదర్శన్, టి. వీరాంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్‌లోకి చేరిక

- **కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు:** నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుంది" అని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్, కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఇరుగు – పొరుగుల సఖ్యత, హక్కుల అమలుతోనే ఆదర్శ సమాజం

## పలువురు వక్తలు

**ఖమ్మం బ్యూరో,నవంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు:** ఇరుగు పొరుగు మధ్య సఖ్యత , వారి హక్కుల నిష్పక్షపాత అమలు తోనే ... ఆదర్శ ఇరుగు _ పొరుగు ల ఆదర్శ సమాజం ఏర్పడుతుందని పలువురు వక్తలు అన్నారు. ఆదర్శ పొరుగు వారు ఆదర్శ సమాజం రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల సందేశం జమాఅతె ఇస్లామీ హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 2130 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ (పొరుగు వారి హక్కులు) ప్రచార ఉద్యమంలో భాగంగా స్థానిక కార్యాలయంలో జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనాబ్ రషాదుద్దిన్ అధ్యక్షతన ముస్లిం మేధావులు రౌండ్ టేబుల్ సమావేశం లో పలువురు వక్తలు మాట్లాడారు. తొలుత ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగు వారు, పక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ అధీనంలో ఉన్న జనం పట్ల ఉదారబుద్ధితో వ్యవహరించాలన్నారు. మరొక ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు జఫర్ అలీ మతీన్ మాట్లాడుతూ సత్సమాజ నిర్మాణం కావాలంటే, శాంతియుత , సమైఖ్య జీవనం కొరకు , ప్రతి ఒక్కరు సత్ ప్రవర్తన , పొరుగు వారిపట్ల సత్ సంబంధాలు కలిగి ఉండాలి అని కోరారు . డిజిటల్ ప్రపంచంలో ఇతరుల భావాలను గౌరవిస్తూ పిల్లలకు పొరుగువారి హక్కులను బోధించడం, వారికి తినుబండారాలు, ఆట వస్తువుల విషయంలో పక్కవారిని కూడా భాగస్వాములను చేయాలని అన్నారు. డేర్ సెక్రెటరీ డాక్టర్ ఫయాజ్ మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ నిర్వహించిన పొరుగు వారి హక్కుల ఉద్యమం వలన పొరుగు వారి మధ్య నైతిక విలువలు మానవ బంధాలు బలపడతాయని అన్నారు . చివరిగా సభధ్యక్షులు జనాబ్ రషాదుద్దిన్ మాట్లాడుతూ సమాజంలో సఖ్యత, సత్సంబంధాలు, మానవతా విలువలను పెంపొందించేందుకు జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా పది రోజుల పాటు 'ఆదర్శ పొరుగు - ఆదర్శ సమాజం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించింది. పొరుగు వారి పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండడం ఇంకా మన పిల్లలకు కూడా అదే శిక్షణ ఇవ్వడం, మంచి పొరుగు వారిగా మారడం మంచి పొరుగు వారిగా మార్చుకోవడం అదే నిజమైన దైవభక్తి, వేగవంతమైన పట్టణ జీవితం, అపార్ట్‌మెంట్ సంస్కృతి వంటి పరిణామాల వల్ల, ఒకప్పుడు కుటుంబంలా ఉన్న పొరుగువారితో సంబంధాలు మెల్లగా కోల్పోయాయని అన్నారు. ఈ ఉద్యమం పొరుగు వారి మధ్య నైతిక విలువలు మానవ బంధాలు బలపడేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ ,జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ,ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాసిం,ఐట రీజనల్ సెక్రెటరీ, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ జేమ్స్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే నా ఎస్డిఎఫ్ నిధుల 10 లక్షల మంజూరు చేస్తా


## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు



**హసన్ పర్తి, నవంబర్ 29(తెలంగాణ ముచ్చట్లు):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పరిధిలోని అర్వపల్లి,బైరాన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు సుమారు 100 మంది శనివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి బలమైన నాయకత్వాన్ని అందించాలని పిలుపునిచ్చారు. అలాగే తన ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించి అర్వపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పాలనలో సంక్షేమం,అభివృద్ధి సమర్థవంతంగా అమలవుతాయని గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరారు.ఈ సందర్భంగా పార్టీ లో చేరిన బీజేపీ మండల నాయకులు అంబాల ప్రభాకర్, బీజేవైఎం మండల నాయకులు కడారి మధుకర్, మేడిపల్లి అఖిల్, బిఆర్ ఎస్ నాయకులు షేక్ అబ్దుల్, తగరం సాంబయ్య, ఆకుల రామ కృష్ణ, తో పాటు 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జట్టీ యుగంధర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగిలి ,రాజు,కృష్ణ,సురేష్,హైదర్,కృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్,అఖిల్,రాము, సాయి కృష్ణ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు 20 లక్షల రూపాయల ప్రోత్సాహకం

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రస్తుతం మూడు విడతల్లో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంలో గ్రామాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడితే, అలాంటి ప్రతి గ్రామానికి తాను తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి 20. లక్షల రూపాయలను మంజూరు చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రకటించారు.గ్రామాల అభివృద్ధి, ఐకమత్యం, శాంతి-సమాధానాలను పెంపొందించడం కోసం ఏకగ్రీవం చాలా ముఖ్యమయిన పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపట్టేందుకు తనవంతు సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.గ్రామ ప్రజలు పరస్పర సహకారంతో, ఐక్యతతో ముందుకు వచ్చి ఏకగ్రీవ గ్రామపంచాయతీకి సహకరించాలని ఆయన హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు.

# వాట్సప్, టెలిగ్రాంలకు కేంద్రం కీలక ఆదేశాలు.. సిమ్ ఉంటేనే సేవలు!



వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టె వంటి కమ్యూనికేషన్ యాప్స్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిమ్ బైండింగ్‌ను తప్పనిసరి చేసింది. అంటే డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (DoT) సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. 90 రోజుల్లో ఈ నిబంధనలను అమలు చేయాలని పేర్కొంది.

కొత్త నిబందనల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిఫైర్ యూజర్ ఎంటిటీస్‌గా పేర్కొంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే అకౌంట్ రిజిస్టర్ చేశారో, ఆ SIM మాత్రమే ఆ ఫోన్‌లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరు గంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి. దీంతో ఇతర దేశాల్లో ఉండే సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను వినియోగించుకోవడం సాధ్యమవుతోంది. సిమ్ బైండింగ్ నిబంధనల వల్ల మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని వాట్సప్, టెలిగ్రామ్ వంటి సంస్థలు ఎలా అమలు చేస్తాయో చూడాలి. ఎవరైతే డీయాక్టివేట్ అయిన సిమ్‌కార్డుతో వాట్సప్ వంటి యాప్స్‌ను వినియోగిస్తున్నారో వారు కూడా ఈ నిబంధనల వల్ల సేవలు పొందలేరు. ప్రస్తుతం యూపీఐ పేమెంట్ యాప్స్ సిమ్ ఉంటేనే సేవలందిస్తున్నాయి.

# పబ్లిక్ ఇష్యూల సందడి: మీషో, ఏక్వస్ సహా 11 ఐపీఓలు.. 6 లిస్టింగ్‌లు




డిసెంబర్ మొదటి వారంలో ప్రైమరీ మార్కెట్‌లో పెద్ద సంఖ్యలో ఐపీఓలు సందడి చేయనున్నాయి. మీషో, ఏక్వస్, విద్యా వైర్స్ వంటి మూడు మెయిన్‌బోర్డు ఐపీఓలు సహా.. మొత్తం 11 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. వీటిలో మీషో అత్యధికంగా రూ.5421 కోట్లు సమీకరించనుంది. ఇవి కాకుండా ఎస్ఎంఈ కేటగిరీలో 6 సంస్థలు లిస్టింగ్‌కు రానున్నాయి. ఆ వివరాలు ఇవీ..

**మీషో ఐపీఓ:** ప్రముఖ ఇకామర్స్ సంస్థ మీషో పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 3న ప్రారంభమై 5న ముగుస్తుంది. డిసెంబర్ 12న షేర్లు లిస్ట్ కానున్నాయి. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.105111గా కంపెనీ నిర్ణయించింది. ఒక్కో లాట్ సైజ్ 135 షేర్లు. ఐపీఓలో భాగంగా రూ.4,250 కోట్లు విలువైన షేర్లను కంపెనీ ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేస్తుండగా.. రూ.1,171 కోట్ల విలువైన 10.55 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తున్నారు.

**ఏక్వస్ ఐపీఓ:** ప్రెసిషన్ కాంపొనెంట్ల తయారీ సంస్థ ఏక్వస్ తొలి పబ్లిక్ ఆఫర్ డిసెంబరు 3న ప్రారంభమై 5న ముగియనుంది. ఐపీఓలో భాగంగా రూ.670 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 2.03 కోట్ల షేర్లను కంపెనీ విక్రయించనుంది. ధరల శ్రేణి రూ.118రూ.124.

**విద్యావైర్స్ ఐపీఓ:** రూ.300 కోట్లు సమీకరించేందుకు ఈ కంపెనీ ఐపీఓకు వస్తోంది. ఇది కూడా డిసెంబర్ 3న ప్రారంభమై 5న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.4852గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లకు లాట్ సైజ్ 288 షేర్లు.

ఎస్ఎంఈ కేటగిరీలో ఆస్ట్రాన్ మల్టీగ్రెయిన్, ఇన్‌విక్టా డయాగ్నోస్టిక్, స్పెబ్ అదెసివ్, క్లియర్ సెక్యూర్డ్ సర్వీసెస్, రావెల్ కేర్, హెల్లోజీ హాలిడేస్, నియోకెమ్ బయో సొల్యూషన్స్, లగ్జరీ టైమ్స్ సంస్థలు ఐపీఓకు వస్తున్నాయి. ఈ ఐపీఓల సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 1న ప్రారంభమై.. 3న ముగియనున్నాయి.


ఇదే కేటగిరీలో ఎస్ఎస్ఎండీ ఆగ్రోటెక్ (డిసెంబర్ 2న); మదర్ న్యూట్రీఫుడ్స్, కేకే సిల్క్ మిల్స్ (డిసెంబర్ 3న); ఎగ్జాటో టెక్నాలజీస్, లాజిసియల్ సొల్యూషన్స్, పర్పుల్ వేవ్ ఇన్ఫోకామ్ (డిసెంబర్ 5న) పబ్లిక్ ఇష్యూలు బీఎస్ఈ ఎస్ఎంఈ ఎక్స్ఛేంజీలో వచ్చేవారం లిస్ట్ కానున్నాయి.



# రూ.50 లక్షల కోట్లకు ఎన్‌బీఎఫ్‌సీల ఏయూఎమ్

బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)ల నిర్వహణ కింద ఉన్న ఆస్తు (ఏయూఎమ్)ల్లో వృద్ధి 18% వద్ద కొనసాగొచ్చని రేటింగ్ సంస్థ క్రిసిల్ అంచనా వేస్తోంది. కొన్ని విభాగాలకు భారీగా రుణాలిచ్చిన కారణంగా, ప్రస్తుతం సంస్థలు కొంత అప్రమత్తత పాటిస్తున్నా.. ఈ వృద్ధి సాధ్యమేనని పేర్కొంది. 202627 కల్లా పరిశ్రమ మొత్తం ఏయూఎమ్ రూ.50 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేసింది. సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి కంపెనీ(ఎమ్ఎస్ఎమ్ఈ)లతో పాటు హామీ రహిత రుణాలు ఇచ్చే విషయంలో ఎన్‌బీఎఫ్‌సీలు ఆచితూచి అడుగేయనున్నాయని క్రిసిల్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ క్రిష్ణన్ సీతారామన్ పేర్కొన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ వ్యాపార రుణాలు పరిశ్రమ ఏయూఎమ్‌లో 6 శాతమని క్రిసిల్ తెలిపింది. ఈ రుణాల చెల్లింపుల్లో జాప్యం పెరిగినందునే, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో 31 శాతానికి పైగా ఉన్న ఏయూఎమ్ వృద్ధి 1314 శాతానికి పరిమితమైంది. ఏయూఎమ్‌లో 11% వాటా ఉన్న వ్యక్తిగత రుణాల వృద్ధి 18% నుంచి 2225 శాతానికి మెరుగవనున్నాయి. అయితే 202324 నాటి 37% వృద్ధి కంటే ఇది తక్కువే. ఏయూఎమ్‌లో 15% వాటా ఉన్న ఆస్తుల తనఖా/సురక్షిత ఎంఎస్ఎంఈలకు ఇచ్చిన రుణాల్లో వృద్ధి 2627 శాతానికి పరిమితం కావచ్చు. ఏయూఎమ్‌లో 6% వాటా ఉన్న పసిడి తనఖా రుణాలు మాత్రం గణనీయంగా పెరగొచ్చు. బంగారం అధిక ధరలు, ప్రజలు కూడా ఈ రుణాలు తీసుకునేందుకు అసంఘటిత రంగం నుంచి సంఘటిత సంస్థలకు మళ్లడం ఇందుకు కారణం.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం - 30 - నవంబర్ 2025

# ఒకే ఒక్క గ్లాస్ మీ జీవితాన్నే మార్చేస్తుంది..

చిన్నప్పటి నుంచి ఆరోగ్య నిపుణులు, మన తల్లిదండ్రులు ఉదయం నిద్ర లేవగానే గోరు వెచ్చని నీరు తాగమని సలహా ఇస్తున్నారు. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు.. అయితే.. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు.. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? చిన్నప్పటి నుంచి ఆరోగ్య నిపుణులు, మన తల్లిదండ్రులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగమని సలహా ఇస్తున్నారు. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు.. అయితే.. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు.. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం అలవాటు చేసుకుంటే... ఈ సాధారణ అలవాటు మీ జీవితంలో చాలా పెద్ద, సానుకూల మార్పులను తీసుకురాగలదు. ఇది మాత్రమే కాదు, ఆయుర్వేదం నుండి సైన్స్ వరకు, ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరంగా పరిగణిస్తారు. నిద్రలేవగానే ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి.. జీర్ణవ్యవస్థ బలంగా ఉంటుంది: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కడుపులో పేరుకుపోయిన గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. మీరు ఉదయం గోరువెచ్చని నీరు త్రాగినప్పుడు, అది మీ పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలు సులభంగా జరుగుతాయి. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.. కడుపు తేలికగా అనిపిస్తుంది. డీటాక్సిఫికేషన్: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల శరీరం డీటాక్సిఫికేషన్ పొందుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగితే, శరీరం లోపలి నుండి శుభ్రపడి, చర్మం కాంతివంతంగా మారుతుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు.. ఇది నిర్విషీకరణ ప్రక్రియలో మరింత సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది: మీరు బరువు తగ్గాలనుకుంటే, గోరువెచ్చని నీరు మీకు సహాయపడుతుంది. ఇది శరీరం జీవక్రియ రేటును పెంచుతుంది.. దీని కారణంగా కేలరీలు వేగంగా కరుగుతాయి. సమాచారం ప్రకారం, ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది. రక్త ప్రసరణ: ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. వేడి నీరు రక్త ధమనులను విస్తరిస్తుంది.. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది.. ఇంకా రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. ప్రకాశవంతమైన చర్మం: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. శరీరం లోపలి భాగాన్ని సరిగ్గా శుభ్రం చేసినప్పుడు, దాని ప్రభావం ముఖంపై కూడా కనిపిస్తుంది. గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది.. మొటిమలు, ముడతలను తగ్గిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.

# నీటిలో వెండి కలుపుకుని తాగితే ఏమవుతుంది?



రాగి పాత్రలు లేదా మట్టితో చేసిన కుండలోని వాటర్ తాగితే ఆరోగ్యానికి మంచిదని, అవి సహజ వాటర్ ఫిల్టర్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతారు. ఇక వెండితో కలిపిన నీరు తాగితే అంతకు మించిన ప్రయోజనాలు ఉన్నాయని కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. అయోడిన్.. వీటిని మార్కెట్లలో టాబ్లెట్ రూపంలో దొరుకుతాయి. వీటిని నీటిలో కలపడం వల్ల నీరు శుద్ధి అవుతాయి. కానీ ఈ పద్ధతిని ఖచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలి. లేదంటే ఎలక్ట్రిక్ ప్యూరిఫైయర్లను కూడా ఉపయోగించవచ్చు. రాగి పాత్రలు లేదా మట్టితో చేసిన కుండలోని వాటర్ తాగితే ఆరోగ్యానికి మంచిదని, అవి సహజ వాటర్ ఫిల్టర్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతారు. ఇక వెండితో కలిపిన నీరు తాగితే అంతకు మించిన ప్రయోజనాలు ఉన్నాయని కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. సర్టిఫైడ్ ఫిట్‌నెస్ కోచ్ తేజల్ ఫరేఖ్ అనే వ్యక్తి ఆచరించి చూపిస్తున్నాడు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతను ఒక కుండ నీటిలో వెండి నాణెం వేసి తాగుతున్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ''నేను 10 సంవత్సరాలకు పైగా నా నీటి కుండలో వెండి నాణెం ఉంచుతున్నాను. ఇది నా కుటుంబ ఆరోగ్యానికి, ముఖ్యంగా నా పిల్లల రోగనిరోధక శక్తికి గేమ్‌ఛేంజర్‌గా ఉంది! వెండిలో సహజ యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నీటిని తాజాగా, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా ఉంచుతాయి. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ స్వచ్ఛమైన, శుభ్రమైన నీటిని తాగేలా చేస్తుంది. జీవక్రియకు సంబంధించిన వ్యాధులను అరికడుతుంది. నీటితో కలిగే వ్యాధులతో పోరాడుతుంది. చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. సెల్యులార్ ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది''అని పరేఖ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టారు. సాధారణంగా వెండికి శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. ఇవి అదనపు వేడిని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఒత్తిడిని జయించి మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది. మానసిక స్థిరత్వం లభిస్తుంది. శరీరంపై వెండిని ధరించడం వల్ల శక్తిని సమతుల్యం చేసే ప్రభావాన్ని కలిగి ఉందని, శక్తిని ప్రోత్సహిస్తుందని మరియు మానసిక మరియు శారీరక శక్తిని పెంచుతుందని నమ్ముతారు. వెండితో శుద్ధి చేసిన నీటిని నిరంతరం తీసుకోవడం వల్ల సెల్యులార్ ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది, ఇది దీర్ఘకాలిక ఆరోగ్యానికి దారితీస్తుంది'' అని పరేఖ్ పేర్కొన్నారు. అయితే నీటిలో వేసే వెండినాణెం 99 శాతం స్వచ్ఛమైన వెండితో తయారు చేయబడి ఉండాలి. మలినాలు లేదా పూతలు లేకుండా ఉండేలా చూసుకోవాలి. నాణెంపై పాచు పేరుకు పోకుండా ఉండటానికి నిమ్మకాయ, బేకింగ్ సోడా వంటి సహజ క్లెన్సర్‌తో వారానికొకసారి శుభ్రం చేస్తూ ఉండాలి. నీటితో వెండి నాణెం కలిపే ముందు ఆ నీరు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. వెండి నీటి వడపోతకు ప్రత్యామ్నాయం కాదని పరేఖ్ అన్నారు. వెండి పాత్రలలో నీరు లేదా ఆహారం ప్రమాదకరం కాదని భావించినప్పటికీ, వెండి లోహాన్ని నీటిలో కలిపి తాగడం మంచిదని చెప్పలేమని లైఫ్ కోచ్ మరియు ఎనర్జీ హీలింగ్ థెరపిస్ట్ సోమా ఛటర్జీ అన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆ నీటిని తాగాలని సూచించకపోవడమే మంచిదని చెప్పారు. వెండి కలిపిన నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శాస్త్రీయంగా నిరూపించబడలేదు మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి అని ముంబైలోని డైటీషియన్ జైనోవా షాల్బీ హాస్పిటల్ జినాల్ పటేల్ నొక్కి చెప్పారు. ''వెండి కలిపిన నీటిని వాడటం వల్ల హానికరమైన దుష్ప్రభావాలు వస్తాయి. వెండి సమ్మేళనాలు తీసుకోవడం వల్ల ఆర్గిరియా వస్తుంది, ఇది తిరిగి మార్చలేని నీలంబూడిద రంగు చర్మం రంగు మారడానికి కారణమవుతుంది. కాలేయం వంటి అవయవాలలో వెండి నానోపార్టికల్స్ పేరుకుపోవచ్చు, కాలక్రమేణా నష్టం కలిగిస్తుంది. వెండి వినియోగం నాడీ సంబంధిత నష్టానికి కూడా ముడిపడి ఉంటుంది''అని పటేల్ వాదించారు. అంతేకాకుండా, వెండి వినియోగం కొన్ని యాంటీబయాటిక్స్ మరియు మందుల ప్రయోజనాలకు ఆటంకం కలిగిస్తుంది. ''వెండి కొంత జీర్ణశయాంతర చికాకు, విరేచనాలు మరియు కడుపు నొప్పిని కలిగిస్తుంది. జాగ్రత్తగా ఉండండి మరియు మీ తాగునీటిలో వెండిని ఉపయోగించకుండా ఉండండి. బదులుగా, ఆరోగ్యంగా ఉండటానికి శుభ్రమైన మరియు ఫిల్టర్ చేసిన నీటిని త్రాగండి. నిరూపించబడని నివారణలపై ఆధారపడటం మంచిది కాదు'' అని పటేల్ అన్నారు.

# ఇలాంటి లక్షణాలు కనిపిస్తే యూరిన్ ఇన్ఫెక్షనే..



వేసవిలో తరచుగా మూత్ర సంక్రమణ సమస్య ఉంటుంది. అయితే, దాని లక్షణాలు చాలా తక్కువగా కనిపిస్తాయి.. ఇన్ఫెక్షన్‌ను త్వరగా గుర్తించలేము. మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. వేసవిలో తరచుగా మూత్ర సంక్రమణ సమస్య ఉంటుంది. అయితే, దాని లక్షణాలు చాలా తక్కువగా కనిపిస్తాయి.. ఇన్ఫెక్షన్‌ను త్వరగా గుర్తించలేము. మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. అందువల్ల, యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలను త్వరగా గుర్తించి, దానికి చికిత్స పొందడం, తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించడం చాలా ముఖ్యం.. అయితే.. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే యూరిన్ ఇన్ఫెక్షన్ ను నయం చేస్తుందని.. వైద్య నిపుణులు చెబుతున్నారు. మూత్ర సంక్రమణ అనేది మూత్ర నాళంలో (మూత్రపిండాలు, మూత్రాశయం, మూత్రనాళం) వచ్చే సంక్రమణం. ఇది సాధారణంగా బ్యాక్టీరియా ద్వారా జరుగుతుంది.. అయితే కొన్నిసార్లు వైరస్ లేదా శిలీంధ్రాల ద్వారా కూడా సంక్రమణ సంభవించవచ్చు. వేసవిలో, డీహైడ్రేషన్ కారణంగా మూత్ర సంక్రమణ తరచుగా సంభవిస్తుంది. వేడిలో తిరగడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి .. దీనివల్ల యూరిన్ ఇన్ఫెక్షన్ వస్తుంది.. ఈ విషయాలను గుర్తుంచుకోవాలి.. దీనిని త్వరగా గుర్తించలేము. అయితే, మూత్ర సంక్రమణ ప్రారంభంలో కొన్ని లక్షణాలు బయటపడతాయి. కానీ ఆ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి.. రోగులు వాటిని విస్మరిస్తారు. దీని కారణంగా ఇన్ఫెక్షన్ చాలా కాలం పాటు ఉంటుంది.. దాని కారణంగా అనేక తీవ్రమైన వ్యాధులు రోగిని చుట్టుముడతాయి. తరచూ మూత్ర సంక్రమణ మూత్రపిండాల్లో రాళ్లకు కారణమవుతుంది. ఇది కాకుండా, మూత్ర నాళంలో ఇన్ఫెక్షన్ ఉండవచ్చు.. ఇది చాలా నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ కారణంగా యూరినరీ ట్రాక్ట్ కూడా ఇరుకుగా మారుతుంది.. దీనికి చికిత్స చేయడం చాలా కష్టమవుతుంది. వేసవిలో, డీహైడ్రేషన్ వల్ల కలిగే యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి. వీటిలో మూత్ర విసర్జన విధానంలో మార్పు.. రోజుకు రెండు లేదా మూడు సార్లు మాత్రమే మూత్ర విసర్జన చేయడం వంటివి ఉంటాయి. మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు కొంచెం మంటగా అనిపించడం. మూత్రం పసుపు లేదా ముదురు రంగులోకి మారడం. మూత్ర నాళంలో ఎల్లప్పుడూ కొంచెం మంటగా అనిపించడం. ఇవి నిర్జలీకరణం వల్ల కలిగే మూత్ర సంక్రమణ ప్రారంభ లక్షణాలు.. డీహైడ్రేషన్ వల్ల మూత్ర ఉత్పత్తి తగ్గుతుంది. దీని కారణంగా మూత్ర నమూనా మారుతుంది. ఇది మొదటగా కనిపించే లక్షణం, కానీ రోగులు దీనిని విస్మరిస్తారు. ఈ లక్షణం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోండి. రోజంతా తగినంత నీరు త్రాగండి.. ఎండలో బయటకు వెళ్ళినప్పుడు నీటిని ఎక్కువగా తాగండి.. మీరు నీళ్లు తాగకపోతే ఖచ్చితంగా వేరే ఏదైనా ద్రవం తాగండి. లస్సీ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం. సత్తు, రసం మొదలైనవి మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే మూత్ర సంక్రమణను నయం చేస్తుంది. వీలైనంత తక్కువగా ఎండలో బయటకు వెళ్లండి. మూత్ర సంక్రమణ.. అలాగే ఇతర లక్షణాలు ఇంకా కనిపిస్తే, వైద్యుడిని సందర్శించడంలో ఆలస్యం చేయవద్దు.


# రోజుకో దానిమ్మ పండు తినడం వల్ల శరీరంలో జరిగే మార్పులు



రోజూ ఒక దానిమ్మ పండు తినడం వల్ల గుండె అనేక ప్రయోజనాలు లభిస్తాయి. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరాన్ని ఎన్నో వ్యాధుల నుంచి కాపాడతాయి. ఈ సూపర్‌ఫుడ్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించవచ్చు. తాజా దానిమ్మ గింజలు లేదా రసం తీసుకోవడం శరీరానికి సహజ శక్తిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. దానిమ్మ పండు రుచికరమైన రుచితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సూపర్‌ఫుడ్. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ ఒక దానిమ్మ పండు తినడం వల్ల శరీరంలో జరిగే మార్పులు, దాని ఆరోగ్య ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం. దానిమ్మలోని పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలలో ఫలకం ఏర్పడకుండా నిరోధించి, రక్త ప్రవాహాన్ని సాఫీగా చేస్తాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ రసం లేదా గింజలను తీసుకోవడం గుండెకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. దానిమ్మలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. రోజూ ఒక దానిమ్మ తినడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి, కణాల నష్టాన్ని నివారిస్తాయి. దీనివల్ల జలుబు, ఫ్లూ వంటి సాధారణ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. దానిమ్మ గింజలు లేదా రసం రోగనిరోధక వ్యవస్థకు సహజ శక్తిని అందిస్తాయి. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మ ఆరోగ్యానికి అద్భుతంగా పనిచేస్తాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల చర్మం ముందస్తు వృద్ధాప్యం నుంచి రక్షించబడుతుంది, ముడతలు తగ్గుతాయి. ఇది కొలాజన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. దానిమ్మలోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, చర్మ వాపును తగ్గిస్తాయి. దానిమ్మ రసం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. దానిమ్మలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది, ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ దానిమ్మ గింజలు తినడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది, పేగు కదలికలు సాఫీగా జరుగుతాయి. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు పేగు ఆరోగ్యాన్ని కాపాడతాయి, జీర్ణ రుగ్మతలను నివారిస్తాయి. దానిమ్మ రసం పొట్టలో అసిడిటీని తగ్గించి, జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. ఈ పండు తినడం ద్వారా జీర్ణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యంగా పునికలాజిన్స్, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇందులోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కణాల నష్టాన్ని నివారిస్తాయి.

## స్నానం నీటిలో చిటికెడు ఇది కలిపారంటే..

# ఊహించలేనన్ని అద్భుతాలు..!



స్నానం చేయడం మన దినచర్యలో ఒక ముఖ్యమైన భాగం. కొంతమంది స్నానం చేయడానికి నీటిలో కొద్దిగా రోజ్ వాటర్ లేదా పసుపు లేదా పచ్చి పాలు కలుపుతుంటారు. దీనివల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయ. అదేవిధంగా చాలా మంది నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని స్నానం చేస్తుంటారు. మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఉప్పు శరీరానికి కూడా మేలు చేస్తుంది. నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల పరిసరాల నుంచి ప్రతికూల శక్తి తొలగిపోవడమే కాకుండా, శరీరానికి అనేక ప్రయోజనాలు కూడా అందుతాయి. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.. స్నానపు నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల చర్మం మురికి శుభ్రమవుతుంది. ఇది మృతకణాలను పూర్తిగా తొలగిస్తుంది. వేసవిలో చెమట వల్ల కలిగే రింగ్‌వార్మ్, దురద మొదలైన చర్మ వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా ఉప్పులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. పరిగెత్తేటప్పుడు, నడిచేటప్పుడు శరీరంలో ఎక్కడైనా నొప్పి అనిపిస్తే, గోరువెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ ఉప్పు కలిపి స్నానం చేయాలి. ఇది కీళ్ల నొప్పి, మోకాలి నొప్పి,వెన్ను నొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల వాపు కూడా తగ్గుతుంది. ప్రతిరోజూ స్నానం నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల అలసట, ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది అలసటను దూరం చేసి శరీరానికి ఉత్సాహాన్ని ఇస్తుంది. ఉప్పు కలిపిన నీటితో స్నానం చేయడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపుతుంది. అదనంగా ఇది శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఉప్పులో శుభ్రపరిచే లక్షణాలు ఉన్నందున, స్నానపు నీటిలో చిటికెడు ఉప్పు వేసి స్నానం చేయడం వల్ల శరీరం నుంచి ప్రతికూల శక్తి, మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. ముందుగా ఒక బకెట్ తీసుకొని దానిని నీటితో నింపాలి. ఈ నీటిలో ఒక టేబుల్ స్పూన్ ఉప్పు వేసి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిలో ఉప్పు కలిసిన తర్వాత స్నానం చేయాలి. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మానికి మేలు జరగడమే కాకుండా ప్రతికూల శక్తిని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌కు కేంద్ర ఆమోదం

దాదాపు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి సూత్రప్రాయ ఆమోదం లభించింది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషి ఫలితంగా ఈ ప్రాజెక్ట్ ముందుకు కదిలింది. సుమారు రూ. 4 వేల కోట్ల వ్యయంతో ఈ మార్గాన్ని నిర్మించనున్నారు. ఈ రైల్వే లైన్ సింగరేణి కార్మికులకు, బొగ్గు రవాణాకు, సమ్మక్క సారక్క జాతరకు వెళ్లే వేలాదిమంది భక్తులకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. వెనుకబడిన పెద్దపల్లి నియోజకవర్గానికి ఇది చారిత్రక పరిణామమని ఎంపీ హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. దాదాపు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి సూత్రప్రాయ ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్ట్ మంజూరు కావడంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన నిరంతర కృషి , పోరాటం ఫలించిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ శుభసందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇప్పటికే సిద్ధమైందని తెలియజేశారు. సుమారు రూ. 4 వేల కోట్ల వ్యయంతో ఈ కొత్త రైల్వే మార్గాన్ని త్వరలో ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం చారిత్రక పరిణామమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో వెనుకబడిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగానే తాను ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు.






## గాంధీ 'హింద్ స్వరాజ్'పై భాగవత్ వ్యాఖ్యలు

బ్రిటిష్ పాలనకు ముందు భారతీ యుల్లో ఐక్యత లోపించిందంటూ మహాత్మా గాంధీ చేసిన పరిశీలన వెనుక వలస బోధనల ప్రభావం ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు. 'బ్రిటిషర్లు ఇక్కడికి రావడానికి ముందు భారతీయులు ఐక్యంగా లేరంటూ గాంధీజీ 'హింద్ స్వరాజ్'పుస్తకంలో రాశారు. అయితే, అది తప్పు. బ్రిటిషర్ల విద్యాబోధనల వల్లే ఆయన అలా భావించి ఉంటారు'అని భాగవత్ అన్నారు.

శనివారం నాగ్‌పూర్‌లో జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగవత్ మాట్లా డారు. 1908లో గాంధీజీ హిందీలో రాసిన ఈ పుస్తకం 1909లో ఇంగ్లిష్‌లోకి తర్జుమా అయింది. ఒక పాఠకుడు, వార్తా పత్రిక ఎడిటర్ మధ్య జరిగే సంభాషణ మాదిరిగా ఆ పుస్తకం ఉంటుంది. 'భారత్‌లో 'రాష్ట్ర' భావన పురాతనమైనది. స్వచ్ఛమైనది. విదేశీయుల పాలనలో ఉన్నప్పుడు కూడా ఇది ఉంది. పాశ్చాత్య దేశాల జాతి అనే ఆలోచనకు పూర్తిగా విరుద్ధమైనది.

భారతీ యులు ఎవరితోనూ వాదనలకు దిగరు. వివాదాలకు దూరంగా ఉంటారు. వివాదం మన స్వభావంలోనే లేదు. సోదరభావాన్ని పెంపొందించడం మన సంప్రదాయం'అని స్పష్టం చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతా ల్లో సంఘర్షణతో కూడిన పరిస్థి తుల్లో అభివృద్ధి చెందాయన్నారు. ఇతర దేశాల్లో మితిమీరిన జాతీయతా భావం వల్లే రెండు ప్రపంచ యుద్ధాలు సంభవించాయన్నారు. అందుకే జాతీయతావాదంతో కొందరు భయపడే పరిస్థితి ఏర్పడింది.

## దేశ భద్రతా వ్యూహాలపై ప్రధానమంత్రి మోదీ సదస్సు




ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో శనివారం అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీపీల వార్షిక సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం వహించారు. దేశ భద్రతా వ్యవస్థపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించినట్లు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సదస్సు గోప్యంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. దేశ భద్రత విషయంలో అత్యుత్తమ విధానాలు, నూతన పద్ధతులను పంచుకోవడానికి పోలీసు అధికారుల సదస్సు ఒక ఉత్తమమైన వేదిక అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ శుక్రవారం రాత్రి రాయ్‌పూర్‌కి చేరుకున్నారు. శనివారం ఉదయం సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఐబీ చీఫ్ తపన్‌కుమార్ డేకా, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగే డీజీపీలు, ఐజీపీల సదస్సును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలో నక్సలిజం, తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి సమస్యలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోందని ఆయన అన్నారు. ఆదివారం సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు.

## కమ్యూనికేషన్ యాప్స్ కోసం సిమ్-బైండింగ్ కొత్త ఆదేశాలు



వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్‌స్‌కు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులు పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు న్యూ టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు2025లో భాగంగా ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ నిబంధనలు 90 రోజుల్లోగా అమలు చేయాలని కమ్యూనికేషన్ యాప్‌స్‌ను ఆదేశించింది.

కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లను టెలికమ్యూనికేషన్ ఐడెంటిఫైర్ యూజర్ ఎంటిటీస్ గా అధికారికంగా వర్గీకరించారు. వెబ్ బ్రైజర్ ద్వారా లాగిన్ అయ్యే యూజర్లకు డీఓటీ కీలక మార్పు చేసింది. వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగించే వారు సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి 6 గంటలకు లాకౌట్ చేయాలి. తిరిగి సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే లాగిన్ కావాల్సి ఉంటుంది. యూజర్ ఏ సిమ్‌తో అకౌంట్ రిజిస్టర్ చేశారో ఆ సిమ్ ఫోనులో ఉంటేనే యాప్ పనిచేస్తుంది. సిమ్ తీసేసినా, ఫోన్ మార్చినా యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. కమ్యూనికేషన్ యాప్‌లు దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడటమే తాజా చర్యల ఉద్దేశంగా డీఓటీ తెలిపింది. ప్రస్తుతం చాలా సర్వీసులు ఇన్‌స్టలేషన్ సమయంలో యూజర్ మెబైల్ నంబర్‌ను ప్రమాణంగా తీసుకుంటున్నాయి. ఆ తర్వాత సిమ్ తీసేసినా, డీయాక్టివేట్ చేసినా యాప్ సర్వీసులు కొనసాగుతున్నాయి. దీంతో స్విచ్చింగ్, డీయాక్టివేటింగ్ తర్వాత కూడా ఈ యాప్‌స్‌ను ఇతర దేశాల్లో ఉండే సైకర్ నేరగాళ్లు ఉపయోగించుకుంటున్నారు. సిమ్ బైడింగ్ విధానంగా మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు చెబుతున్నారు.

## ఐబొమ్మ రవి పైరసీ షాకింగ్ వ్యవహారాలు వెల్లడించారు



ఐబొమ్మ రవి రెండో విడత కస్టడీ ముగిసింది. శనివారం నాటి విచారణలో ఐబొమ్మ రవి సంచలన విషయాలు వెల్లడించారు. ఓటీటీలో వచ్చే ప్రతీ సినిమాను రికార్డింగ్ చేసినట్లు అంగీకరించారు. సినిమా రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి కూడా పోలీసులకు వివరించారు. ఐబొమ్మ పూర్తి పేరు.. ఇంటర్నల్ బొమ్మగా పేర్కొన్నారు. అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలీగ్రామ్ నుంచి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం రవి ఈమెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. కస్టడీ ముగియడంతో మళ్లీ నాంపల్లి కోర్టుకు రవి తరలించారు.

## అఖండ 2లో ఐటెం సాంగ్ లేదు..క్లారిటీ ఇచ్చిన బాలయ్య



అఖండ 2 సినిమాలో ఐటెం సాంగ్ ఉందన్న వార్తలపై హీరో నందమూరి బాలయ్య క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాలో సంయుక్త మీనన్ చేసిన జాజికాయ జాజికాయ పాట అద్భుతంగా వచ్చిందన్నారు. ఈ పాటను అందరూ ఐటెం సాంగ్ అనుకుంటున్నారు... కానీ అది ఐటెం సాంగ్ కాదు, సినిమాలో ఓ పుట్టిన రోజు సీన్ సందర్భంగా జాజికాయ జాజికాయ పాట వస్తుందని తెలిపారు హీరో నందమూరి బాలయ్య. అఖండ 2 సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ శుక్ర వారం రోజున హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి బాలయ్య మాట్లాడారు.

కరోనాతో భారతదేశమంతా భయపడుతున్న తరుణంలో అఖండ చిత్రాన్ని విడుదల చేసి ఘన విజయాన్ని అందుకున్నామని గుర్తు చేశారు బాలయ్య. ఇక ఇప్పుడు అఖండ 2 సినిమా వస్తున్నట్లు పేర్కొన్నారు. మహా శివుడు శక్తి, ఆదిశక్తి సాక్షిగా గంగమ్మ తల్లి ఆశీర్వాదంతో చెబుతున్నానని... ఈ రుద్ర తాండవ విన్యాసం నాలో ఆవేశమై, ఆ త్రినేత్రుడి వీక్షణ దృష్టి నాలో నిక్షిప్తమై, ఆయన త్రిశూలం నా ఆయుధానికి శక్తి శూలమై.. ఎలా ఉండబోతుందో నా పాత్ర మీరు తెరపై చూస్తారన్నారు.



## పార్టీ పరాజయంపై ఆరా రాహుల్, మల్లికార్జున్ ఖర్గే

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ను ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ శనివారంనాడు కలుసుకున్నారు. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరాజయంపై ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. బిహార్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ అల్లావరు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ రామ్, అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బిహార్‌లో పార్టీ పరాజయంపై ఇటీవల కూడా ఇందిరాభవన్‌లో ఖర్గే, రాహుల్ గాంధీ సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పరాజయానికి దారితీసిన పరిస్థితులపై ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఎన్డీయే రూ.10,000 ఇన్సెంటివ్ స్కీమ్‌ను ప్రకటించడం, బిహార్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు, టిక్కెట్ల పంపిణీలో జరిగిన జాప్యం వంటివి ఎన్నికల్లో పార్టీ పరాజయానికి కొన్ని కారణాలుగా అభ్యర్థులు అధిష్ఠానానికి విన్నవించినట్టు తెలుస్తోంది.

బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ 'మహాగఠ్‌బంధన్'లో భాగంగా 61 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టింది. అయితే కేవలం 6 సీట్లలోనే గెలుపొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి రెండంకెల స్థాయి సీట్లు కూడా సంపాదించుకోలేక పోయింది. నాటి ఎన్నికల్లో 75 సీట్లు గెలిచిన మహాకూటమి భాగస్వామి పార్టీ ఆర్జేడీ సైతం ఈసారి కేవలం 25 స్థానాల్లోనే గెలిచింది. దీంతో మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లకే పరిమితమైంది.



## రాశీ ఖన్నా సీనియర్ పాత్రలపై దృష్టి

ఊహలు గుసగుసలాడే, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, టచ్ చేసి చూడు.. ఇలా తెలుగులో బోలెడన్ని సినిమాలు చేసింది హీరోయిన్ రాశీఖన్నా.. కానీ, ఈమధ్య తెలుగులో కంటే పరభాషా చిత్రాలతోనే ఎక్కువ బిజీగా ఉంటోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్ అనే ఏకైక మూవీ చేస్తోంది. హిందీలో 120 బహదూర్ మూవీతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించింది.

ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ.. ఒక మెట్టు దిగి చీప్ పాత్రలు చేసే ప్రసక్తే లేదని తెగేసి చెబుతోంది. రాశీ ఖన్నా మాట్లాడుతూ.. దక్షిణాదిన నేను ఎన్నో కమర్షియల్ సినిమాలు చేశాను. ఓ అడుగు ముందుకేసి హిందీలో బలమైన పాత్రల్నే చేయాలనుకున్నాను. కమర్షియల్ సినిమాలు చేయడం ఇష్టమే.. కానీ, దానికి కూడా లిమిట్ ఉంటుంది.

ఒక్కో యాక్టర్‌కు ఒక్కో రకంగా పరిమితులు ఉంటాయి. నావరకు వస్తే నన్ను చీప్‌గా చూపించే పాత్రలు చేసేందుకు నేను ఒప్పుకోను. ఆ పాత్ర నేను పెట్టుకున్న నిబంధనలను దాటడంతోపాటు, అందులో నేను మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తానంటే మాత్రం వెంటనే నో చెప్పేస్తా.. అని రాశీ చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ తెలుగులో చివరగా 'తెలుసు కదా' సినిమాలో మెప్పించింది.